www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -18 శుక్రవారం 18 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడి

## వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి

**జపాన్ పర్యటనలో**

**తొలిరోజే కీలక ఒప్పందం**

**ఫ్యూచర్ సిటీలో పెట్టుబడికి అంగీకారం**

**సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ**





హైదరాబాద్,,ఏప్రిల్17ప్రజావినికిడి : సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. .మిగతాది 2లో...

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ జాబితాలో ప్రకటన**

**-తనకు దక్కిన అరుదైన అవకాశమన్న రామ్మోహన్**




2లో

# గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు కీలక ఆదేశాలు

**ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వవద్దన్న హైకోర్టు**

**గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు**

**సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించవచ్చని స్పష్టీకరణ**




2లో

# పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్

**ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం**

**ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి**



2లో.

# ప్రజలే కూలుస్తారు

## ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకేం

**బంగ్లాదేశ్ మాదిరిగా ప్రజలేఉద్యమిస్తారు**

**కంచభూములపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనమెందుకు? : కెటిఆర్**




హైదరాబాద్ఏప్రిల్17ప్రజావినికిడి :
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన తమకు లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అ న్నారు."ఈ ప్రభుత్వాన్ని పడగొ ట్టే ఖర్మ మాకేం పట్టలేదు %ా% బం గ్లాదేశ్ లాగా ప్రజలే కూలగొడతారు" అంటూ సంచల న వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఎంఎల్ఎ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం అని, ప్రజలు తమ దగ్గరకు వచ్చి ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారని మాత్రమే చెప్పారని అన్నారు. కాంర గెస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించాలనే ప్రజలే కోరుతున్నారని, సమయం వచ్చినప్పుడు ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్లాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉండాలని తాము కోరుకుంటున్నామని, రేవంత్ రెడ్డే ఐదేళ్లు సిఎంగా ఉండాలని ఉద్ఘాటించారు. అప్పుడే రాష్ట్రంలో కాం గ్రెస్ మరో 20 ఏళ్ల పాటు అధికారంలోకి రాదని విమర్శించారు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలని అన్నారు.మిగతాది 2లో...

# భూసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు..

**భూ భారతితో వివాదాలకు శాశ్వత ముగింపు..**

**భూ అక్రమార్కుల భరతం పడతాం..**

**రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



3లో.

# రాజ్యాంగాధిపతినే ఆదేశిస్తారా?

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది - గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం



**న్యూఢిల్లీ,**,ఏప్రిల్17ప్రజావినికిడి :
గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# వక్ఫ్ ఆస్తుల జోలికి వెళ్లం

## సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ

**తదుపరి విచారణ వరకు యథాతథ స్థితి**

**సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ**

**కొత్త చట్టంపై స్టే ఇవ్వొద్దని అభ్యర్థన**

**అంగీకరించిన ధర్మాసనం**

**ప్రభుత్వ కౌంటర్‌పై తర్వాతి ఐదు రోజుల్లో**

**రిజాయిండర్లు వేయాలని పిటిషనర్లకు ఆదేశం**

**విచారణ మే 5వ తేదీకి వాయిదా**



న్యూఢిల్లీఏప్రిల్17ప్రజావినికిడి :
తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తుల జోలికి వెళ్లబోమని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. వక్ఫ్ సవరణ చట్టంపై ఎలాంటి స్టే ఇవ్వొదని అభ్యర్థించింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా నమోదైన పిటిషన్లపై, సుప్రీంకోర్టు లేవనెత్తిన అభ్యంతరాలపై సమాధానం ఇచ్చేందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని కోరింది. దీనికి అంగీకరించిన కోర్టు.. తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది

# ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)
మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం
కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం

హైదరాబాద్,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు-వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు--ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ-ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

# ప్రజలే కూలుస్తారు

(మొదటి పేజీ తరువాయి)
పార్టీ ఫిరాయింపులను మెదలు పెట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. ఆ యారాం గయారాం సంస్కృతిని ఇందిరాగాంధీ తీసుకువచ్చారని గుర్తుచేశారు. పార్టీ మారిన ఎం ఎల్ఎలు ఎక్కడ ఉన్నారో వారికే తెలియటం లేదని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. తనకేం తెలుసని కడియం శ్రీహరి అంటున్నారని.. ఆయన ఏ పార్టీలో ఉన్నారో అంత అయోమయంగా ఉందని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో గురువారం బిఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు డైరెక్షన్స్‌ను స్వాగతిస్తున్నామని అన్నారు. వందల ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరణ చేస్తారో రాష్ట్ర ప్రభుత్వాన్ని చెప్పాలనటం సంతోషకరమని అన్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ తర్వాత ఇంకో సిఎం అయితే రాజీనామా చేసేవారని.. రేవంత్ రెడ్డి కాబట్టి దులుపుకుని పోతున్నారని విమర్శించారు.

ఇది హెచ్‌సియు విద్యార్థులు, ప్రొఫెసర్ల, పర్యావరణవేత్తల విజయం అని కెటిఆర్ అభివర్ణించారు. అధికార మదంతో విర్రవీగి రారాజులం, నియంతలం అని భావిస్తే అది పొరపాటు అని పేర్కొన్నా రు. గచ్చిబౌలి హెచ్‌సియు వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాయని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. తమ వాదనను సమర్థిస్తూ నివేదికను అందజేసిన కేంద్ర సాధికార సంస్థకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. న్యాయస్థానంలో విషయం తేలేదాక కంచ గచ్చిబౌలి భూమిని తాకట్టు పెట్టడానికి, లీజుకు ఇవ్వరాదని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టులో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. ఆర్థిక అవకవతవలపై ఏజెన్సీలతో విచారణ చేయాలని సుప్రీంకోర్టుకు ఇచ్చినా నివేదికలో తెలిపిందని అన్నారు.

ప్రధాని మోదీ స్పందించి విచారణకు ఆదేశించాలి
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించాలని కెటిఆర్ అన్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మోదీకి కూడా కాంగ్రెస్ కుంభకోణంలో వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు జడ్జితో లేదా సిబిఐ, సివిసి లేదా ఇతర విచారణ సంస్థలతో విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ డైలాగులు కొడితే సరిపోదని% విచారణ జరిపించాలని కోరారు. మోదీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని అన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూళ్లు చేస్తున్నారని ఏడాది క్రితం మోదీ అన్నారని గుర్తుచేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే కాంగ్రెస్ సర్కార్‌పై మోదీ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రవచనాలు చెబుతున్న మోదీ..రేవంత్ ప్రభుత్వంపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఆర్ఆర్ ట్యాక్స్ అని మాట్లాడిన ఏడాది తర్వాత హెచ్‌సియులో ఏదో జరుగుతుందని హర్యానాలో మాట్లాడారని పేర్కొన్నారు. రూ. 10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే విచారణ జరపాల్సిందేనని పేర్కొన్నారు. హెచ్‌సియులో ఏ సమస్య ఉన్నా వస్తానని రాహుల్ గాంధీ గతంలో చెప్పారని.. ఇప్పుడు ఎక్కడ ఉన్నారని నిలదీశారు. ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, అందుకే హెచ్‌సియు వ్యవహారంలో రాహుల్ గాంధీ నోరు మెదపడం లేదని ఆరోపించారు. చెరువును తాకట్టు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని ఆరోపించారు. ఏఐ వీడియోలు లేవన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద కూడా రేవంత్ రెడ్డి కేసులు పెడతారా..? అని అడిగారు. బిజెపికి చిత్తశుద్ధి ఉందా.. లేదా..? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తామని, నెలాఖరులో బిఆర్ఎస్ సమావేశం తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్లి ఆధారాలతో సహ ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో బిజెపికి ఎండగడతామని అన్నారు.మూటల వేట సిఎందే కానీ.. సిఎస్, అధికారులు బలవుతున్నారని కెటిఆర్ అన్నారు. ఇప్పుడు ఐఎఎస్, అటవీ అధికారుల వంతు అయ్యిందని పేర్కొన్నారు. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉం డాలని సూచించారు. కొందరు పోలీసులు రేవంత్‌రెడ్డి సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. రేవంత్‌కి సొంత సైన్యంలా పనిచేస్తోన్న కొంతమంది పోలీస్ అధికారులు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

# కాంగ్రెస్ కు బిజెపి భయపడుతోంది

## అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
## 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
## డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,,ఏప్రిల్17ప్రజావినికిడి :
కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటీష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్
గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన
## 21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి

న్యూఢిల్లీ,,ఏప్రిల్17ప్రజావినికిడి :ాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.ద

# గ్రూప్-1 నియామకాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

ఏప్రిల్17ప్రజావినికిడి :
తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 నియామక ప్రక్రియపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియపై విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వవద్దని ఆదేశించింది. అయితే వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను మాత్రం కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.గ్రూప్-1 ఫలితాలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రెండు సెంటర్లలోనే 74 మందికి ర్యాంకులు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. గ్రూప్-1 ఫలితాల్లో అవకతవకలు జరిగాయనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. తెలుగు మీడియం విద్యార్థులను నిర్లక్ష్యం చేశారని ఆరోపణలు వచ్చాయి.

## జీడిమెట్లలో విషాద ఘటన
# పిల్లలను నరికి ఆత్మహత్యచేసుకున్న తల్లి

హైదరాబాద్,,ఏప్రిల్17ప్రజావినికిడి : జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో ఓ హృదయ విదారక ఘటన చోటు-చేసుకుంది. కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (7), ఆశిష్ రెడ్డి (5) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన ఒత్తిడులను వివరించినట్టు- సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్ తో పరిశీలనలు చేపట్టారు. ఈ సంఘటన గాజులరామారంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

# పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్
## ఎమ్మెల్యేలలకు కేటాయించిన భూములు స్వాధీనం
## ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,,ఏప్రిల్17ప్రజావినికిడి : హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఉ, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటుపరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు-చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ- హబ్‌ను ఏర్పాటు-చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు




న్యూఢిల్లీ,,ఏప్రిల్17ప్రజావినికిడి : వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వ ప్రతిభ కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇందులో ఎపి నుంచి రామ్మోమన్ నాయుడు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు.నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ఇరిగేషన్ ఆఫీసా లేక చార్జింగ్ స్టేషనా..?

- ప్రభుత్వ కార్యాలయాలు కాస్త చార్జింగ్ స్టేషన్ లా మారిపోతున్నాయా?
- ప్రభుత్వ కార్యాలయాలను చార్జింగ్ స్టేషన్లుగా మార్చేసిన ఇరిగేషన్ అధికారులు..
- దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తూ దొరికిపోయిన షాద్ నగర్ నీటిపారుదల శాఖ అధికారి..
- షాద్ నగర్ పట్టణంలో ఇరిగేషన్ అధికారుల రూటే సపరేటు..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంను ఈవీ కారులకు చార్జింగ్ స్టేషన్ అడ్డాగా తయారు చేశారు. అధికారులు దర్జాగా కార్లలో ఇంటి నుండి బయలుదేరి వచ్చి ఎంచక్కా ఆఫీస్ కార్యాలయంలో విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ కార్ల వాడకం అధికమైన నేపథ్యంలో ఇంటి దగ్గర చార్జింగ్ పెడితే వందలు దాటి వేలల్లో బిల్లు తడిచి మోపడౌతుందన్న కారణంతో చూసేవారెవరు అడిగే వారెవరు అనే ధీమాతో ఎంచక్కా కార్యాలయంలోనే చార్జింగ్ స్టేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. పేదవారికి 200 యూనిట్లు దాటిందంటే చాలు దాదాపు 1500 రూపాయల తగ్గకుండా బిల్లులు వేస్తున్న విద్యుత్ శాఖ మరి ఇలా విద్యుత్తు చౌర్యం చేస్తున్న అధికార కార్యాలయాలపై ఎందుకు ఉదాసనీయంగా వ్యవహరిస్తున్నారు. దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులపై విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. చార్జింగ్ స్టేషన్ అడ్డాగా మారిన నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించేదెవరు చర్యలు తీసుకునేది ఎవరో చూడాల్సిందే.

# కంచె గచ్చబౌలి భూములను కాపాడాం

## బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు

## పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ



హైదరాబాద్,ఏప్రిల్17ప్రజావినికిడి : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## భూ భారతి తో నా సమస్య తీరుతుందని ఆశిస్తున్నా

**ఎం.డీ.రహీమ్,ఖాజీ పూర్,మద్దూరు మండలం.**



మా నాన్న మైనుద్దీన్ చనిపోయి చాలా సంవత్సరాలు అయింది.నాన్న పేరిట ఉన్న ఎకరా భూమి నా పేరిట విరాసత్ చేసుకోవాలని ధరణి ద్వారా దరఖాస్తు చేసుకున్నాను. మూడేళ్లుగా మద్దూరు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఇప్పటికి విరాసత్ కాలేదు. ఇప్పుడు కొత్తగా భూభారతి పోర్టల్ ద్వారా నా సమస్య తీరుతుందని దరఖాస్తు చేసుకున్నా..విరాసత్ అవుతుందని ఆశిస్తున్నా.. **-ఏప్రిల్17ప్రజావినికిడి**

## అన్నదమ్ములకు భాగ పరిష్కారం కాలేదు.

**ఆశప్ప,( గొల్ల మొగులప్ప కొడుకు), ఖాజీపూర్.**



1991లో అప్పటి ప్రభుత్వం మా నాన్న వాళ్ళకి 3 ఎకరాల పొలం ఇచ్చింది.మాది ఉమ్మడి కుటుంబం కావడంతో మా పెద నాన్న గొల్ల చంద్రప్ప పేరిట ఆ 3 ఎకరాల భూమి ఉంది. ఇప్పుడు మా నాన్న గొల్ల మొగులప్ప, చినాన్న నర్సప్ప కు ఒక్కో ఎకరా పొలం రావాలి.ధరణిలో దరఖాస్తు చేసినా ఇప్పటికీ మా పెద నాన్న పేరుతోనే ఆ 3 ఎకరాల భూమి చూపిస్తోంది.ముగ్గురు అన్నదమ్ములకు ఒక్కొక్కరికి ఒక ఎకరా భూమి చేసి భాగ పరిష్కారం చేయాలని కొత్త చట్టం ద్వారా దరఖాస్తు చేశా. **-ఏప్రిల్17ప్రజావినికిడి**

## నా భర్త చనిపోయి ఐదేళ్లయినా నాకు భూమి రాలేదు.

**మణెమ్మ,ఖాజీపూర్, మద్దూరు మండలం.**



మాది ఖాజీపూర్.నా భర్త దాసరి బాల కిష్టప్ప చనిపోయి ఐదేళ్లు అయింది. అతని పేరు మీద ఊర్లో 3 ఎకరాల పొలం ఉంది.భర్త చనిపోయాడు.ఆ భూమి నా పేరు మీద చేయండి సారూ..అని ఇప్పుడు ఇక్కడ రాపించిన.
**-ఏప్రిల్17ప్రజావినికిడి**

# భూసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు..

## భూ భారతితో వివాదాలకు శాశ్వత ముగింపు.. భూ అక్రమార్కుల భరతం పడతాం..

## రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..






ప్రజావినికిడి,(హైదరాబాద్):
కాజీపూర్ భూసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చులేకుండా పరిష్కరించే విధానం నిరంతర ప్రక్రియగా సాగుతుందని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ ను గురువారం ఆయన నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలం కాజీపూర్‌లోలాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో 2025 భూ భారతి చట్టం ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. 2020 రెవెన్యూ చట్టం వలన ప్రజలు అధికారుల చుట్టూ తిరిగారు.2025 భూభారతి చట్టం వలన అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తారు. అంతేగాక కొత్త చట్టం వలన ప్రజలకు పైసా ఖర్చులేకుండా పని జరుగుతుంది.ఇకపై గ్రామాలలో భూసమస్యలపై జవాబుదారీతనం లభించేలా త్వరలో గ్రామపరిపాలనాధికారుల నియామకం జరుగుతుంది. ఇంతవరకు అక్రమదారిలో కొంతమంది అక్రమార్కులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ,రైతుల భూములను తిరిగి వెనక్కుతీసుకుంటాం. కోర్టులో లేని భూ సమస్యలను పరిష్కరిస్తాం.భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సదరు ఆస్తి వివరాలు కలిగిన మ్యాప్‌ను కూడా జతచేసేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజలకు ఈ సౌకర్యం కల్పించేందుకుగాను సుమారు ఆరు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నాంసామాన్యుల భూములకు భద్రత భరోసా కల్పించేలా భూ భారతి చట్టంలో అనేక కొత్త నిబంధనలు ప్రవేశపెట్టాం.మే 1 నుంచి నేడు పైలట్ ప్రాజెక్టులు ప్రారంభమైన 4 జిల్లాలను మినహాయించి మిగిలిన 28 జిల్లాలలో 28 మండలాలను ప్రయోగాత్మకంగా తీసుకొంటాం.తొలి 4 పైలట్ ప్రాజెక్ట్ మండలాల్లో సమస్యలను జూన్ 2వ తేదీనాడు రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తిగా పరిష్కరిస్తాం.అదేపద్ధతిని రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం.ప్రజలకు మేలు చేసే భూ భారతి చట్టాన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రయత్నించాయి. ధరణి వల్ల ఎన్నో భూసమస్యలు ఉన్న ప్రతిపక్షసభ్యులు ఈ చట్టంతో వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ఈ భూభారతి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది.దీనిని ప్రతిపక్షాలు పొగడకపోయినా రైతన్నలను దృష్టిలో పెట్టుకొని దుష్ప్రచారం చేయవద్దు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఎందరో ప్రముఖుల ఆలోచనలతో అక్షర రూపం దాల్చిన భూభారతి మరో వందేళ్లపాటు వర్ధిల్లుతుందని మంత్రి పొంగులేటి అన్నారు.

# కాలనీవాసులకు మురుగు వాసన నుంచి విముక్తి ..

## త్వరలో ప్రారంభం కానున్న భూగర్భ డ్రైనేజీ పనులు..

## స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):గురువారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జలమండలి జి.ఎం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి బృందావన్ మెడోస్ శ్రీ శ్రీనివాస కాలనీ జక్కిడి నగర్‌కాలనీలో పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థలేని కాలనీలకు నూతన డ్రైనేజ్ పైప్ లైన్ త్వరలో ప్రారంభమవుతుందని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరలోనే డ్రైనేజీ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరడం జరిగింది.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ బృందావన్ మెడోస్, శ్రీ శ్రీనివాస కాలనీ మీదుగా జక్కడి నగర్ కాలనీ నుంచి బ్యాంక్ కాలనీలోని శ్రీ వైష్ణవి మెడికల్ షాపు వరకు నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన కోసం జలమండలి సిజిఎం శనివారం రోజు వస్తారని సోమవారం రోజు డ్రైనేజ్ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని జలమండలి జనరల్ మేనేజర్ తెలియజేయడం జరిగింది.ఈఈ కార్యక్రమంలో జలమండలి డి జీఎం రాజగోపాల్ మేనేజర్ సిరివెన్నెల,బృందావన్ మెడోస్ అధ్యక్షులు శశికాంత్ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రంజన్,జక్కిడి నగర్ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్,కాలనీ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జగన్మోహన్ చారి,శర్మ, కాలనీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# స్వాతి రెసిడెన్సీ దగ్గర గత సంవత్సరన్నర క్రితం

# ఆగిపోయిన ట్రంక్ లైన్స్ పనులు మళ్ళీ ప్రారంభం.



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
స్వాతి రెసిడెన్సీ దగ్గర పనులు సకాలంలో పూర్తి అయితే చుట్టుప్రక్కల దాదాపు పది కాలనీ వాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి:ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గురువారం రోజు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ దగ్గర గత సంవత్సరన్నర క్రితం ఆగిపోయిన ట్రంక్ లైన్స్ పనులు మళ్ళీ ప్రారంభం చేస్తున్న నేపథ్యంలో గురువారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులు స్థానిక చుట్టుప్రక్కల కాలనీ వాసులచే అట్టి ప్రదేశాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా చుట్టుపక్కల కాలనీవాసులు(బాలాజీ నగర్,ఫేస్.2,లక్ష్మీ భవాని కాలనీ,టీ నగర్,కె.వి.ఎన్.రెడ్డి కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ,అంజలి రెసిడెన్సీ,స్వాతి రెసిడెన్సీ,లక్ష్మీ ప్రసన్న కాలనీ,ఆదర్శ్ నగర్,పవన్ గిరి,ఎల్లారెడ్డి ఫేస్.2 తదితర కాలనీలు) హాజరయ్యారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో ఇట్టి ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ స్థలంలో నుంచి అట్టి డ్రైన్స్ వెళుతున్న నేపథ్యంలో అట్టి ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని కొరడం జరిగింది.దానికి వారు సానుకూలంగా స్పందించి స్థలం ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది.అయితే కొందరు నాయకులు అట్టి స్థల యజమానిని బెదిరించి అట్టి స్థలం ఇవ్వొద్దని వారికి తెలిపినా నేపథ్యంలో వారు అట్టి ట్రంక్ లైన్ పోవడానికి నిరాకరించారు అని తెలిపారు.మరోసారి అట్టి ప్రైవేటు యజమానులచే పలు దఫాలుగా మాట్లాడి స్థలం ఇవ్వడానికి ఒప్పించడం జరిగింది.ఎన్నో అడ్డంకులు అధిగమించి ప్రస్తుతం పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు.అలాగే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఇట్టి ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా ప్రస్తుత స్థితిగతులు చూసుకొని ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా సరిఅయిన ఎత్తుపల్లాలు చూసుకొని పనులు ప్రారంభం చేయాలని ఆదేశించారు.ట్రంక్ లైన్ ఔట్ లేట్ ఎర్పాటు చేయించి మీకు డ్రైన్స్ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు పోచపోయిన జగదీష్ యాదవ్,చంద్రారెడ్డి,నర్సింగ్ గౌడ్,అనిల్ కుమార్,నాగార్జున రెడ్డి మరియు వాటర్ వర్క్స్ అధికారులు రాజు,బిల్డర్ జగన్ మోహన్ రెడ్డి,పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**"తులం బంగారం ఎక్కడ?" ప్రభుత్వాన్ని నిలదీసిన కందుకూరు మహిళలు**

**కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత**



ప్రజావినికిడి,(కందుకూరు):
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం కొద్దిగా ఉద్రిక్తతకు దారి తీసింది.ఈ కార్యక్రమంలో 105 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.అయితే,చెక్కులు అందుకున్న మహిళలు ఒక్క మాటతో అధికారులను ఆశ్చర్యపరిచారు. "తులం బంగారం హామీ ఏమైంది?" అని వేదికపైనే ప్రశ్నలు గుప్పించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తామని చెప్పిందని గుర్తు చేస్తూ,ఆ హామీని నిలబెట్టుకోవాలని మహిళలు గట్టిగా డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికైనా ప్రభుత్వానికి బుద్ధి వచ్చి,హామీలను అమలు చేయాలి,అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు,స్థానిక నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# 26.7 కేజీల గంజాయి పట్టివేత..

**రెండు కేసుల్లో ఇద్దరి అరెస్టు -తొమ్మిది మందిపై కేసు నమోదు**



ప్రజావినికిడి, (నాంపల్లి):
ధూల్‌పేట్‌లో గంజాయి అమ్మకాలకు అక్రమంగా దిగుమతి చేసుకున్న 25.230 కేజీల గంజాయిని ఎస్ టిఎఫ్ఏ టీమ్ పట్టుకున్నారు.ఇదే టీమ్ మరో 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా పట్టుకున్న 26.7 గంజాయి విలువ రూ.13.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేసినట్లు టీం లీడర్ అంజి రెడ్డి తెలిపారు. ధూల్‌పేట లో రాణి అవంతి బాయ్ విగ్రహం సమీపంలో ఒరిస్సా నుంచి దిగుమతి చేసుకున్న గంజాయిని తీసుకవెలుతున్న అకాష్‌సింగ్‌ను ఎస్ టి ఎఫ్ఏ టీమ్ సిబ్బంది పట్టుకున్నారు. పట్టుకున్న వ్యక్తిని గంజాయిని ధూల్‌పేట్‌లో అప్పగించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న లఖన్‌సింగ్, సంజయ్‌సింగ్,జ్యోతి బాయ్,అనంద్‌సింగ్, మణిష్ సింగ్,దీప, నిరంజన్ కుమార్‌లపై కూడ కేసు నమోదు చేసినట్లు అంజి రెడ్డి తెలిపారు.జియాగూడ పీలా కాశీ శివమందిర్ సమీనంలో గంజాయిని అమ్మకాలు జరుపుతున్న భద్రినారాయణ్ సింగ్‌ను ఎస్ టిఎఫ్ ఏ టీమ్ పట్టుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో బంగ్లా వాలా అజయ్‌సింగ్, మంజు దేవిలకు సంబంధం ఉండడంతో వారిపై కూడ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రోగుల సహాయకులకు అన్నదానం



ప్రజావినికిడి, (నాంపల్లి): ఐఅసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 6 వందల మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్,సెంట్రల్ యూనియన్ స్పోర్ట్స్ సెక్రటరీ శంకర్, టిఎన్జిఎస్ హైదరాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి వైదిక్ శాస్త్ర,సభ్యుడు ముఖీమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు,క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి.శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీఆర్ఓ మహ్మద్ వహీద్,మహ్మద్ హబీబ్ చావుష్,ఐటిఐ అధ్యక్షులు సత్యనారాయణ, మహ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు,తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ముజీబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పర్యవేషణ లోపం లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిఎస్ఎండీసీ)పని తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే..**





ప్రజావినికిడి,(హైదరాబాద్):
శాసనసభ కమిటీ హాల్లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ పనితీరుపై సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన జహీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి,జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ కాంతారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు ఇతర సిబ్బంది తోపాటు రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ సెక్రటరీ శ్రీ ఎన్ శ్రీధర్ , తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ ఇతర సిబ్బందితోపాటు తెలంగాణ ఆడిట్ జనరల్ మాధవి పాల్గొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,రాష్ట్ర ఖనిజ సంపదను అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యవేషణ లోపంతో గతంలో ఇసుక,మైనింగ్ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర వనరులను సామాన్యునికి అందకుండా చేసి కొందరి ఆదాయమును పెంచిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశానుసారం దళారీ వ్యవస్థను నిర్మూలించి ఇసుకను సామాన్యునికి అందేటట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కృషి చేయటం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టే ప్రతి పేదవాడికి ఇసుకను ఉచితంగా అందించాలానే లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. సంస్థ ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషించాలని కోరారు.

# బెట్టింగ్ యాప్‌లకు మరో విద్యార్థి బలి.. ఫ్యాన్‌కు ఉరి వేసుకొని సూసైడ్

హైదరాబాద్ఏప్రిల్17ప్రజావినికిడి : బెట్టింగ్ యాప్‌లకు మరో విద్యార్థి బలయ్యాడు. బెట్టింగ్ యాప్ లో డబ్బులు పోగొట్టుకుని ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిటిలో అత్తాపూర్ పరిధిలోని రెడ్డి బస్తీలో ఉంటున్న గద్వాల్ జిల్లాకు చెందిన పవన్ అనే యువకుడు.. మాసబ్ ట్యాంక్ జెఎన్ టియులో ఎంటెక్ చదువుతున్నాడు.
ఈ క్రమంలో బెట్టంగ్ లకు అలవాటు పడి.. బెట్టింగ్ యాప్స్ లో బెట్టింగ్ పెట్టిన పవన్ ఒకేసారి 1 లక్ష రూపాయలు పోగొట్టుకున్నాడు. ఇంటి నుంచి తల్లిదండ్రులు పంపిన డబ్బులతోపాటు తన వద్ద ఉన్న ఐఫోన్, రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్‌ను అమ్ముకొని బెట్టింగ్ పెట్టాడు. దాంట్లో మొత్తం డబ్బు పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన పవన్.. ఇంట్లోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు క్టేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తార్నాక జంక్షన్‌లో నేటి నుచి రాకపోకలు

**యూటర్న్‌లు ఎత్తేసిన ట్రాఫిక్ పోలీసులు**



హైదరాబాద్,ఏప్రిల్17ప్రజావినికిడి గత కొన్ని రోజులుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. తార్నాక జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వైపు నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారంనుంచి మే 2 వరకు ట్రయల్ రన్ నిర్వహించ నున్నారు. మొత్తం 15 రోజుల ట్రయల్ రన్ అనంతరం.. శాశ్వతంగా ఆ జంక్షన్‌ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం తార్నాక జంక్షన్ క్లోజ్ చేసి ఉండటం వల్ల ఉస్మానియా వర్సిటీ, లాలాపేట మధ్య నేరుగా రాకపోకలు సాగించే వీలు లేకుండా పోయింది. వర్సిటీ నుంచి లాలాపేట వెళ్లాలంటే తార్నాక జంక్షన్ నుంచి మెట్టగూడ వైపు ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాల్సి వస్తోంది. అలాగే.. లాలాపేట్ నుంచి వర్సిటీ వైపు రావాలంటే తార్నాక జంక్షన్ నుంచి హబ్సిగూడ వైపు ముందుకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. దీంతో సమయంతో పాటు ఇంధనం కూడా వృథా కావడంతో ప్రయాణికులు నిరసలను తెలిపారు. ఇప్పటికే పెట్రోల్ ధరలు సెంచరీ దాటి చుక్కలు చూపిస్తుండగా.. ఈ యూటర్న్‌లు వాహనదారులుగా ఇబ్బందిగా మారాయి. ఈ నేపథ్యంలో తార్నాక జంక్షన్‌ను తెరవాలని గతకొద్ది రోజులుగా వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు.. మళ్లీ జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో తార్నాక ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో కూడా ఇలాంటి పరిస్థితి ఉంది. దీనిని కూడా పునరుద్దరించాలని కోరుతున్నారు.

# ఘనంగా కుంట్లూరు వ్యాస్ మోడల్ హైస్కూల్ గ్రాడ్యుయేషన్ వార్షికోత్సవ వేడుకలు..



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):
కుంట్లూరు కనకదుర్గా నగర్ లోని వ్యాస్ మోడల్ హైస్కూల్ గ్రాండ్ పేరెంట్స్ డే, గ్రాడ్యుయేషన్ డే వార్షికోత్సవ వేడుకలు కలిపి ఒకేసారి స్కూల్ ఆవరణలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్,మెడల్స్ ప్రధానం చేశారు.చిన్నారులు ఆటలు,పాటలతో అందర్నీ అలరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా స్కూల్ వ్యవస్థాపకులు పడమటి సాయి రెడ్డి, కరస్పాండెంట్ పడమటి సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రపంచంలో శక్తివంతమైనది చదువు ఒకటేనని అన్నారు.విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు కళా, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలన్నారు. వ్యాస్ మోడల్ హై స్కూల్ లో కేవలం మార్కులు ఒక్కటే కాదని,చక్కటి క్రమశిక్షణ కూడా నేర్పుతామన్నారు. సమాజంలో మంచి చెడులను చిన్నప్పటినుంచే తెలిపే బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు.పాఠశాల నుండి దేశానికి అవసరమయ్యే వ్యక్తులు తయారవుతారన్నారు. గురువులు గర్వపడే విధంగా చిన్నపిల్లలు ఎదగాలన్నారు. చిన్నపిల్లలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు.ఆస్తులు, అంతస్తులు మనిషి జీవితాన్ని నిర్దేశించలేవని,కేవలం చదువుతోనే మనిషి జీవితంలో వెలుగులు నిండుతాయని, తరగని ఆస్తి చదువు అన్నారు.చదువంటే కేవలం పుస్తక పరిజ్ఞానమే కాదు ఆటలు,క్రమశిక్షణ, మానవీయ,నైతిక విలువలు నేర్చుకోడమే అసలైన విద్య అన్నారు.పాఠశాల అనేది దేశ భవిష్యత్తును నిర్దేశించే స్థలం అన్నారు. చిన్నపిల్లలు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. పిల్లలకు మంచి పౌష్టిక ఆహారంతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. పిల్లలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. చిన్నపిల్లలు ఇష్టపడి చదివి.గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గురువుల సూచనలు పాటిస్తూ,ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేశం గర్వపడే విధంగా పిల్లలు ఎదగాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యను, విలువలతో కూడిన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ప్రతి అంశంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యా విలువలను పాటిస్తున్న విద్యాసంస్థగా తమ వ్యాస్ మోడల్ హైస్కూల్ ఉందన్నారు. చిన్నపిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే మా స్కూల్ యొక్క లక్ష్యం అన్నారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు మంచి వారితో స్నేహం చేసేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మా స్కూల్లో ఉన్నతమైన విద్యతో పాటు చక్కటి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.మంచి విద్యతో పాటు చక్కటి నడవడికను నేర్పుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పడమటి సత్యవాణి,ఇంచార్జ్ విశాఖ సంఘ్,టీచర్లు సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈత కోసం వెళ్ళి ఇద్దరు బాలురు మృతి



–ఏప్రిల్17ప్రజావినికిడి సాగర్ కాలువలో ఈతకోసం వెళ్ళిన ఇద్దరు బాలురు ఈత రాక మృత్యువడిలోకి చేరుకున్నారు. ఖమ్మం నగరంలో త్రీటౌన్‌లోని గాంధీ చౌక్ ప్రాంత నివాసి అన్నం సుబ్బారావు, –రేణుకా దంపతుల కుమారుడు కిరణ్ తేజ (16 ) , పంపింగ్ వేల్ ప్రాంతానికి చెందిన కూచిపూడి ముద్దు కృష్ణ–, అర్చనల కుమారుడు బెన్విత్(16 ) ఇద్దరు బాలురు మంచి స్నేహితులు. ఇటీవల పదో తరగతి పరీక్షలు రాశారు. వేసవి సెలవులు కావడంతో గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో క్రికెట్ అడుకుంటామని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి దానవాయి గూడెం వద్ద మున్నేరు చెక్ డ్యామ్ సమీపంలోని సాగర్ కాలువలో ఈత కొట్టేందుకు వెళ్ళి ఈత రాక ప్రమాదవశాత్తు నీళ్ళలో మునిగి గల్లంతయ్యారు.సమాచారం తెలిసిన వెంటనే స్థానిక గజ ఈతగాళ్ళు డిఆర్ఎఫ్ బృందానికి సమాచారం అందించి వారి సేవలను వినియోగించినప్పటికి వారిని రక్షించలేకపోయారు. పోలీసులు గజఈతగాళ్లతో గాలించి మృతదేహాలను బయటకు తీసి మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటన ఇరు కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ బాలురుల మ్రతదేహాలను సందర్శించి నివాళ్లులర్పించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# భూ భారతితో భూముల హక్కులు భద్రం..

**భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం.. - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి..**

**షాద్ నగర్ లో భూభారతి 2025 చట్టంపై భారీ అవగాహన సదస్సు..**

**షాద్ నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో సదస్సు..**

**సదస్సుకు హాజరైన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, రైతులు,నాయకులు, మీడియా ప్రతినిధులు..**







ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి-2025 చట్టంతో రైతుల భూముల హక్కులు భద్రంగా ఉంటాయని,
రైతుల మేలు కోసం భూ సమస్యల సత్వర పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో స్థానిక ఆర్డిఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సుకు కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గం లోని ఆయా మండలాల తహసిల్దార్లు,రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు,సబ్ రిజిస్టర్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,రైతులు నాయకులు మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అవగాహన సదస్సును ఉద్దేశించి కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ,
భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్యంశాలను కలెక్టర్ వివరించారు. ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు,షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలన్నారు. ముఖ్యంగా తహసీల్దార్లు చట్టంలోని ప్రతీ అంశంపై అవగాహన సాధించాలన్నారు. మ్యూటెషన్లు,జారీ చేసిన పాస్‌పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. వారసత్వంగా సంక్రమించే భూముల మ్యుటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై సూచనలు చేశారు.

**భూ సమస్యల సత్వర పరిష్కారం..**

భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. భూభారతి కీలక అంశాలలో భాగంగా ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు,రికార్డులలో తప్పుడు సవరణకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులు నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అలాగే మ్యూటిషన్ కొనుగోలు దానం తనక బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టేదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ అలాగే మ్యూటిషన్ ఒకేరోజు జరిగిపోతుందని తెలిపారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ అదేవిధంగా మెడిటేషన్ ప్రక్రియ గురించి పలు విషయాలను వివరించారు. వలసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డులు మ్యూటిషన్ చేస్తారని నిర్ణీత వ్యవధిలో తహసిల్దార్ మ్యూటిషన్ చేయకపోతే డీమ్డ్ మ్యూటిషన్ గా పరిగణించబడుతుందని తెలిపారు. పాత పాస్ పుస్తకం ఉంటే అందులో నమోదు చేయడం లేదా కొత్త పాస్ పుస్తకం జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సివిల్ లేదా రెవిన్యూ కోర్టు తీర్పు లోక్ అదాలత్ అవార్డు అసైన్మెంట్ పట్టా 38 సర్టిఫికెట్ 13 బి సర్టిఫికెట్ ఓఆర్సి సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే ఆర్డిఓకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు.
ఇక సాదా బయినామాల క్రమబద్ధీకరణ విషయంలో 2014 జూన్ రెండు కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదాభాయి నామ ద్వారా కొనుగోలు చేసి గత 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటూ 2020 నుండి ఆ మధ్యకాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్నాచిన్న కారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డివోలు విచారణ చేసి అర్హత ఉన్నవారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని హక్కుల రికార్డులు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారని తెలిపారు.
ఇందులో ముఖ్యంగా రెండు అంచల అప్పులు వ్యవస్థ ఉంటుందని తెలిపారు తహసిల్దార్ జారీచేసిన పాస్ పుస్తకాలు లేదా భూదార్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పిలు చేసుకోవచ్చు రెవెన్యూ డివిజనల్ అధికారి ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్కు రెండవ అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా భూమి హక్కుల రికార్డులు భూభారతి పోర్టల్ లో అందరికీ అందుబాటులో ఉంటాయని అందరికీ వాటి నకల్ తీసుకోవచ్చని తెలిపారు.

**సమస్యలపై పరిష్కారం కోరిన ప్రజలు, రైతులు**

షాద్ నగర్ మున్సిపాలిటీలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు నాయకులు ప్రజలు జిల్లా కలెక్టర్ ను పలు విషయాలు సమస్యలు ప్రస్తావించి పరిష్కార మార్గాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రజలు అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానం చెప్పారు. విల్లర్ల గ్రామ నాయకుడు నరసింహారెడ్డి,మైనార్టీ నాయకులు ఇబ్రహీం, లైబ్రరీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,క్యాసెట్ శీను,సీనియర్ జర్నలిస్టులు,సంజీవ్ కుమార్,రాఘవేందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి శ్రీశైలం,బోవ యాదయ్య తదితరులు జిల్లా కలెక్టర్ ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. ఇందులో ముఖ్యంగా
ధరణి స్లాట్ బుకింగ్ సందర్భంగా చెల్లించిన రుసుము డబ్బులు తిరిగి ఇవ్వలేదని, కాస్తుల కాలం ఉంటుందా లేదా అని, ఆయా భూముల సమస్యలకు పరిష్కారం,విరాసత్, సాదా బైన,వీలునామ తదితర అంశాలకు సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్ కు సంధించారు. అదేవిధంగా చాలామంది తమ వ్యక్తిగత భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్,ఆర్డీవో ఎన్ ఆర్ సరిత, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత,ఎమ్మార్వో పార్థసారథి, వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం,ఎంపీడీవో బన్సీలాల్,ఏఈలు నిశాంత్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆయా గ్రామాల కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

**భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు**



తిరుపతిఏప్రిల్17ప్రజావినికిడి
ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు- తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని.. క్షేత్రస్థాయికి రావాలని కోరారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్ భూమనకు ఫోన్ చేశారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయన్ను కోరారు. ఎమ్మెల్యేల ఫోన్ నేపథ్యంలో గోశాలకు వస్తానని భూమన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

## జెడ్ పి హెచ్ ఎస్ నాగోల్ లో యాన్యువల్ డే

**సెలబ్రేషన్ లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త..**







ప్రజావినికిడి,(నాగోల్):
టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తవిద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల నాగోల్ కాత్యాయని గార్డెన్ నాగోల్ లో జరిగిన వార్షికోత్సవం లో హాజరై ప్రసంగించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల మీద వుంది అని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా వుండి కష్టపడి చదవాలి అని అన్నారు.
విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. చదువుల్లో,క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,సిఐ సూర్య నాయక్ స్కూల్ చంద్ర శేఖర్ అజాద్, సత్యనారాయణ గౌడ్ , కన్న గౌడ్ చిరంజీవి గౌడ్,రవి కుమార్ హెడ్మాస్టర్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు రవికుమార్ ఉపాధ్యాయులు ,స్కూల్ యాజమాన్యం,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ, కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలి

**మోదీ, అమిత్ షా, కిషన్ రెడ్డిలపై కాంగ్రెస్ నేతల ఘాటు వ్యాఖ్యలు...**

**స్పందించిన బండి సంజయ్**



హైదరాబాద్,ఏప్రిల్17ప్రజావినికిడి
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలపై కాంగ్రెస్ నేతలు ఉపయోగించిన భాష అత్యంత దారుణమని, అది కేవలం అవమానకరంగానే కాకుండా ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు వారి వ్యక్తిగత అభిప్రాయాలు కావని, రాహుల్ గాంధీ స్వయంగా రాసిచ్చిన స్క్రిప్ట్‌ను వారు చదివారని ఆరోపించారు. తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నేతలు రాజకీయ దివాలాకోరుతనంతో అవమానకరంగా మాట్లాడారంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తోందని అన్నారు. చేసిన వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశమంతా ఛీత్కరించుకుంటుందన్న నిరాశ కావొచ్చు లేదా దేశాన్ని ఇంకా దోపిడీ చేయలేకపోతున్నామనే పేరాశ కావొచ్చు, కానీ వ్యక్తిత్వం, వివేకం మరిచి ప్రధానమంత్రి స్థాయి వ్యక్తిపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం దారుణమని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వారి భాష తీరును చూస్తుంటే 2029లో కాదు, మరో యుగం గడిచినా ఆ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ఆయన విమర్శించారు.

# 'కోర్ట్' మరో రికార్డ్ !




నటుడు నాని సమర్పణలో, 'వాల్ పోస్టర్' సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన 'కోర్ట్' చిత్రానికి రామ్ జగదీష్ తొలిసారిగా దర్శకత్వం వహించారు. సుమారు 10 కోట్ల పరిమిత బడ్జెట్‌తో, పెద్ద స్టార్ క్యాస్టింగ్ లేకుండా తెరకెక్కినప్పటికీ, 'కోర్ట్' సినిమా తన బలమైన కథనం, వాస్తవిక చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా న్యాయ వ్యవస్థను చూపించిన తీరు, నటీనటుల ప్రతిభ సినిమా విజయానికి కీలకమయ్యాయి.

ప్రారంభం నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన ఈ చిత్రం, తొలి రోజే 8 కోట్లు వసూలు చేసి సత్తా చాటింది. మొదటి వారాంతం ముగిసేసరికి 23 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద పట్టు నిలుపుకుంది. ఇక రెండో వారం ముగిసే సమయానికి, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వసూళ్లు 50 కోట్ల మార్కును దాటడం విశేషం. తెలుగులో ఒక కోర్ట్ రూమ్ డ్రామా ఈ స్థాయి వసూళ్లు సాధించడం అరుదని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్ల నుంచి మాత్రమే కాదు, ఓటీటీ వైపు నుంచి కూడా ఈ సినిమాకి అనూహ్యమైన రెస్పాన్స్ లభిస్తోంది. నాన్ ఇంగ్లిష్ చిత్రాల విభాగంలో .. గ్లోబల్ గా 5వ స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాకి ఈ స్థాయి రెస్పాన్స్ వస్తుండటం విశేషమంటూ మేకర్స్ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా నటి అభినయ వివాహం





బహుభాషా నటి అభినయ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆమె తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్(సన్నీ వర్మ)తో ఏడడుగులు వేశారు. జూబ్లీహిల్స్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అభినయ, కార్తీక్ చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు పెద్దల అంగీకారంతో పెళ్లి బంధంలోకి అడుగు పెట్టారు. అభినయ 2008లో రవితేజ హీరోగా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'నేనింతే' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించిన 'ముక్తి అమ్మన్' అనే సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.అభినయ గతంలో తమిళ స్టార్ హీరో విశాల్‌తో కలిసి 'మార్క్ ఆంటోనీ' అనే సినిమాలో నటించారు. ఆ క్రమంలో ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ పుకార్లపై విశాల్‌తో పాటు అభినయ కూడా స్పందించారు. అప్పుడే తన లాంగ్ టర్మ్ రిలేషన్, ప్రియుడి గురించి మీడియాకు అభినయ వివరించడంతో పాటు కార్తీక్ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి పుకార్లకు చెక్ పెట్టారు. ఈ క్రమంలో మార్చి 9న అభినయ, కార్తీక్ నిశ్చితార్థం జరిగింది. నిన్న వివాహ బంధంతో ఇద్దరూ ఒకటయ్యారు. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు.



# అందుకే లైమ్ లైట్ లో ఉండలేకపోయా!

%బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.

సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది.తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.

దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.




# అంతర్జాతీయంగా మరో ఘనత సాధించిన 'బాహుబలి-1'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకదిగ్గజం రాజమౌళి కాంబినేషన్లో వచ్చిన 'బాహుబలి' చిత్రాలు భారతీయ సినీ పరిశ్రమ ఘనతను తార స్థాయికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా టాలీవుడ్ సత్తాను ఈ సినిమాలు విశ్వవ్యాప్తం చేశాయి. తాజాగా 'బాహుబలి-1' సినిమా అంతర్జాతీయంగా మరో ఘనతను సాధించింది. 'బాహుబలి-1' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసి ప్రభంజనం సృష్టించింది. తాజాగా నెట్ ఫ్లిక్స్ వేదికగా ఇప్పుడు స్పానిష్ భాషలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పానిష్ భాషలో ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాను అంతర్జాతీయ మాధ్యమాల్లో మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని నెట్ ఫ్లిక్స్ భావిస్తోంది.ఈ చిత్రంలో అనుష్క, తమన్నా, రానా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్, కిచ్చా సుదీప్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందించారు. ఆర్కా మీడియా వర్క్ ఈ చిత్రాన్ని నిర్మించింది. 2015 జులై 10 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రూ. 180 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం... అఖండ విజయాన్ని సాధించి రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసింది.



# పూరి సినిమాలో రాధికా ఆప్టే

విలక్షణ పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సౌత్ లో కూడా ఆమె కొన్ని సినిమాలు చేసింది. ఆ తర్వాత అదే సౌత్ నటుడిపై ఆమె కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు కూడా చేసింది. అలా సౌత్ సినిమాలకు ఆమె దూరమైంది. తమిళ్‌లో ఆమె ధోని, కబాలి లాంటి సినిమాల్లో నటించింది. ఇక తెలుగులో లయన్, లెజెండ్ సినిమాల్లో కనిపించింది. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య బిడ్డకు జన్మనిచ్చిన రాధికా ఆప్టే, మళ్లీ సినిమాల్లోకి రావాలనుకుంటోంది. తన సినిమాలో ఓ పాత్ర కోసం రాధిక ఆప్టేను సంప్రదించాడట దర్శకుడు పూరి జగన్నాథ్. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా రాబోతోంది. ఇప్పటికే సీనియర్ నటి టబును ఓ కీలక పాత్ర కోసం తీసుకున్నారు. ఇప్పుడు సేతుపతికి జోడీగా రాధికా ఆప్టేని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ లో సెట్స్ పైకి వస్తుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. పూరి, విజయ్ సేతుపతి, రాధికా ఆప్టే కాంబినేషన్ అంటే చూడ్డానికి ఆసక్తికరంగా ఉంటుంది.




# థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే చిత్రం'చౌర్య పాఠం'

బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ టాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. చౌర్య పాఠం సినిమా ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. బుధవారం మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ "అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే.అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. మౌత్ పబ్లిసిటీ పై నమ్మకంతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు.ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న సమయంలో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ ఇది"అని అన్నారు. హీరో ఇంద్రా రామ్ మాట్లాడుతూ "ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది"అని తెలిపారు. డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఇంద్ర చాలా కష్టపడ్డాడు. థియేటర్స్‌లో సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, రోల్ రీడా, క్రిష్ పాల్గొన్నారు.

# 'సారంగపాణి జాతకం'ట్రైలర్ టాక్ : ఇదేమి హస్త ప్రయోగం కాదు..

ఈ వేసవి కాలంలో కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ సరికొత్త కామెడీ ఎంటర్టైనర్‌ను వెతుకుతున్న ప్రేక్షకులకోసం 'సారంగపాణి జాతకం' అనే కామెడీ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రియదర్శి హీరోగా, మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ రీసెంట్ గా విడుదలయ్యింది. ఇక ఈ సినిమా పలు ఫన్నీ సీన్స్ తో ఫుల్ లెంగ్త్ ఫన్నీ ఎంటర్టైనర్ అని ఒక క్లారిటీ ఇచ్చేసింది. ట్రైలర్ లో ముఖ్యంగా ప్రియదర్శి, వెన్నెల కిశోర్ మధ్య జరిగే సంభాషణలు కథకు బలంగా నిలుస్తున్నాయి. జాతకం, చేతిరేఖల విశ్లేషణ నుండి హత్యలపై కామెడీ సీన్స్ వరకు ఈ రెండు పాత్రధారులు తమ స్టైల్‌లో వినోదాన్ని అందిస్తున్నారు. రోపా కొడువయూర్ హీరోయిన్‌గా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించారు. కామెడీ టైమింగ్‌లో ఎప్పుడూ మెప్పించే వైవా హర్ష కూడా తన కామెడీ పంచ్‌లతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు.




రెండోసారి బ్లాక్‌బస్టర్ ప్రియదర్శి పాత్ర ఓ చేతిరేఖలు నమ్మే వ్యక్తిగా కనిపించనుంది. అతడి నమ్మకాలు, ఆస్ట్రాలజీపై విశ్వాసాలు కథను భిన్న కోణంలో తీసుకెళ్తాయి. కామెడీ నేపథ్యంలో మర్డర్ మిస్టరీని కూడా మిక్స్ చేసి రూపొందించిన రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. హీరో జాతకం నుంచి జీవితాన్నే మార్చుకోవాలని చూసే కోసం రకరకాల పరిస్థితులకు దారి తీస్తున్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ చివర్లో హర్ష చెప్పే డైలాగ్ "ఇలాంటి వాళ్లను పెంచి పెద్దచేశావా?" అన్న తీరు ప్రేక్షకులను నవ్వించకుండా ఉండదు. అలాగే అన్ని నువ్వే చేసుకోవడానికి ఇదేమి హస్త ప్రయోగం కాదు.. హత్య ప్రయత్నం అంటూ వెన్నల కిషోర్ చెప్పిన విధానం కూడా మరింత హైలెట్ అయ్యింది. ఈ డైలాగ్‌తో ట్రైలర్ ముగియడం సినిమాపై క్యూరియాసిటీ పెంచేలా ఉంది. ఇది ఓ క్లాస్, మాస్ అందరికీ నచ్చే కామెడీ అని చెప్పవచ్చు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613